

శివకుమార్, ఆనంద్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ- గండీడ్

మండలపరిధిలోని పెద్దవార్వాల్ గ్రామంలో రథసప్తమి సందర్భంగా ఆదివారం శ్రీ చెన్నకేశవ స్వామి వారికి ప్రత్యేక పూజలునిర్వహించారు.అనంతరం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు శనివారం విడుదలైన ఆర్మీ ఫలితాల్లో అగ్నిపథ్ ఎంపికయ్యారు.అగ్నివీర్ కు ఎంపికైన శివకుమార్, ఆనంద్, ఎస్.లవ కుమార్ లను ఎమ్మెల్యే మహేష్ రెడ్డి శాలువలతో సత్కరించి అభినందించారు. యువత ఉద్యోగాలలో రాణించి దేశ సేవకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ లలిత చిన్నారెడ్డి, కాశీనాథ్ రెడ్డి, డీలర్ అంజియ్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



అడుగులు ముందుకు ?

- వచ్చే ఎన్నికల్లో పోటీకి రంగం సిద్ధం
- యువత వైపు ఓటరు ముగ్గు
- హామీల అమలు కోసం నిలదీత
- గులాబీ ,కమలాన్ని నిలదీయనున్న ఓటర్లు
- ప్రత్యామ్నాయ నాయకులు వైపు మొగ్గు

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల కదలికలు అడుగడుగున పరిశీలిస్తున్నారు.పథకం ఏదైనా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.చదువుకున్న వారిలో నూటికి 90 శాతం కులమతాలకతీతంగా లౌకిక ప్రజాస్వామ్యమే మేలని అంటున్నారు. కేంద్రంలో ఉన్న కమలాన్ని రాష్ట్రంలో ఉన్న గులాబీని కాదని ప్రత్యామ్నాయ మార్గాల వైపు ఓటర్లు మొగ్గుచూపుతున్నారు.



నవ తెలంగాణ – మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజక వర్గాల్లో అధికార పార్టీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు.బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నా యంగా ముందుకు వస్తున్న బీజేపీ పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు విముఖత వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సిట్టింగ్ అభ్యర్థులకే మరోసారి అవకాశం లభిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చారు.దీంతో బీఆర్ఎస్‌లో ఉన్న ఆశావాదుల ఆశల్లో నీళ్ల చల్లినట్లయింది. ఇక బీజేపీ నుంచి ఎన్నికల బరిలో నిలవడానికి యువత ఆసక్తి కనబరచడం లేదు.బలాబలాలు జయప్రజయాలు పరిశీలించిన తర్వాత బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ కూటమిని తీసుకురావడానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉవ్విల్లూరుతున్నారు. లౌకికవాదానికి తూట్లు పొడిచే బీజేపీ వ్యవహార శైలి పట్ల యువత వెనకడుగు చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో టీఆర్ఎస్ తర్వాత ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వచ్చే విధంగా యువత తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు.

టీఆర్ఎస్ హామీల అమలులో విఫలం

రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైంది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దారి మళ్ళించే విధంగా ప్రకటనలు చేస్తున్నారు.2014లో ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల సాగుభూమి ఇస్తామన్నారు.2018లో లక్ష రూపాయల రుణమాఫీ, నిరుద్యోగులకు భృతి అందజేస్తామన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ మూడు హామీలు 90 శాతం అమలు కాలేదు. అందుకే ఈసారి రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు ముగ్గు చూపుతున్నారు. టీఆర్ఎస్ లో అనేకమంది గెలుపు గుర్రాలు ఉన్నప్పటికీ ఇసుక మాఫియా మైనింగ్ భూకబ్జాలలో నాయకులకు చెడ్డ పేరు వచ్చింది.అందుకే ప్రత్యామ్నాయ పార్టీలవైపు జిల్లా ప్రజలు చూస్తున్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ అధికార పార్టీలో

ఉన్న

నాయకుల వ్యవహార శైలి వల్ల జిల్లా ప్రజలు విసిగి వేసారి పోయారు.

కాంగ్రెస్ వైపు ప్రజల చూపు

ఈసారి జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ వైపు ఉమ్మడి జిల్లా ప్రజలు చూస్తున్నారు. ముఖ్యంగా అధికార పార్టీలో ఎమ్మెల్యే పదవి కోసం త్రిముఖ పోటీ నెలకొంది. అభివృద్ధి పనులు సైతం ఆశించిన స్థాయిలో జరగలేదు.అందుకే ఈసారి కాంగ్రెస్ పార్టీ వైపు ఓటర్లు దృష్టి సారించారు. ముఖ్యంగా జడ్చర్ల నియోజకవర్గంలో అనిరుధ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కాంగ్రెస్ నుండి పోటీ పడుతున్నారు. అతిపెద్ద సామాజిక వర్గమైన బీసీల నుండి వచ్చిన ఎర్ర శేఖరకు మంచి పేరుంది. అయితే మొదటి నుంచి హెచ్చరికలో కాంగ్రెసును బలోపేతం చేయడానికి అనిరుద్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి.

కల్వకుర్తి నుంచి కాంగ్రెస్ అభ్యర్థులుగా మాజీ ఎమ్మెల్యే వంశి చంద్రారెడ్డి ఉన్నారు. మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో

వని చేసిన ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సైతం కాంగ్రెస్ టికెట్ కోరుతున్నారు. ఐక్యత ఫౌండేషన్ పేరుతో ఇప్పటికే సుమారు 20 కోట్లు ఖర్చుపెట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం పాఠశాలల్లో మినరల్ వాటర్ ఏర్పాటు పేద పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు పోటీ పరీక్షల్లో పాల్గొనే వారికి మౌలిక వసతులు ఏర్పాటు, శిక్షణ తదితర అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ఇక్కడ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డికి అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ గెలుపు సునాయాసంగా మారుతుంది. ఇక అచ్చంపేటలో డీసీసీ అధ్యక్షులు వంశీకృష్ణ ఇప్పటికే ప్రజలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు జరిగినా ఆయన గెలుపు నల్లేరు మీద నడకే. నాగర్ కర్నూల్ నుండి మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అధికార పార్టీకి వ్యతిరేకంగా ఏ చిన్న అవకాశం వచ్చిందో వదిలిపెట్టడం లేదు. అయితే స్థానిక ఎమ్మెల్యేలు ఊహించడానికి కూచుకుల్ల రాజేష్ రెడ్డి

సహకారం అవసరం. వీరు ఇరువురు కలిస్తే కాంగ్రెస్ గెలుపు సులభతరమే. దేవరకద్ర జి మధుసూదన్ రెడ్డి మక్తల్ శ్రీహరి వనపర్తి చిన్నారెడ్డి నారాయణపేట శివకుమార్ రెడ్డి గద్వాల పటేల్ ప్రభాకర్ రెడ్డి పోటీపడే అవకాశాలు ఉన్నాయి. వీరు ఇప్పటినుండి బాధ్యతలు తీసుకొని ప్రచారంలో ఉంటే టీఆర్ఎస్ ను కట్టడి చేయడం సులభమే. బీజెపికి దూరం దూరం ఉద్యమ నేపథ్యం కలిగిన మహబూబ్‌నగర్ జిల్లాలో బీజేపీ కి ఓటర్లు దూరంగా ఉంటున్నారు.గతంలో నారాయణపేట, మహబూబ్‌నగర్, కల్వకుర్తిలో పూర్తిచేసి ఓడిపోయిన ఘటనలున్నాయి. ఇక మహ బూబ్‌నగర్ జిల్లాలో బీఎస్పీ జనసేన జన సమితి పార్టీలు న్నాయి. ఈ పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయి. బీఎస్పీ ఎస్సీ నియోజక వర్గాలైన అచ్చంపేట, అలంపూర్లో ప్రభావితం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రజలలో వామపక్షాలు

ఉమ్మడి జిల్లాలో తమకు ఉన్న పరిమిత బలమైన ఉద్యమాలలో పార్టీలు కమ్యూనిస్టు పార్టీలు. కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులను ఐక్యం చేయడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారు.అంగన్వాడీలు, ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజన కార్మికులు హెల్త్ వర్కర్లు ఉపాధ్యాయులు నిరుద్యోగులు ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో పని చేస్తున్న కూలీలు వీరందరినీ సంఘటితం చేసి ఉద్యమంగాల వైపు నడిపిస్తున్నారు.

పోలీసు సిబ్బంది కష్టపడి పని చేయాలి : ఎస్పీ

నవతెలంగాణ-మహబూబ్ నగర్

పోలీసు సిబ్బంది కష్టపడి పని చేయాలని ఎస్పీ కే నరసింహులు అన్నారు. జిల్లాల్లో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది బాగోగులు తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ కే నరసింహులు. ఆదివారం 1వ, 2వ, గ్రామీణ, మహిళా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు, డీఎస్పీ గారి కార్యాలయంలో ఎస్పీ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ నందు వచ్చిన వారికి సరైనా న్యాయం చేకూరెలా చూడా లన్నారు. వీలైనంత వరకు ఫామిలీస్ ని కలడానికే వీలు కల్పించాలని అక్కడ సిబ్బందిని ఆదేశించారు.మీ యొక్క ఎస్‌హెచ్‌ఓ చెప్పిన పనిని సరియైన సమయానికి చేసి మంచి పేరు తెచ్చుకోమని కోరారు. ప్రతి వర్టికల్ నందు ప్రతి ఒక్కరూ మంచిగా పని చేస్తే మీ యొక్క పోలీస్ స్టేషన్ కు మంచి పేరు వస్తుందన్నారు. అలాగే మీకు ఏమైనా సమస్యలు ఉంటేమీ ఎస్ఐ, సీఐ,డీఎస్పీ లను సంప్రదించి పరిష్కరించు కోవాలని ఎస్పి అన్నారు. విధులు ఎక్కువగా ఉన్నప్పుడు అందరూ సిబ్బంది కష్టపడి పని చేయాలి అప్పుడే మంచి ప్రతిఫలం దక్కుతుందన్నారు. సమయం దొరికినప్పుడల్లా ఫ్యామిలీతో గడపమని చెప్పారు.

పెట్రోల్ పిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



నవతెలంగాణ- గండీడ్

మండల పరిధిలోని రెడ్డిపల్లి గేటు వద్ద నూతన పెట్రోల్ పిల్లింగ్ స్టేషన్‌ను ఆదివారం ఎమ్మెల్యేమహేశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాహనాదారులకు వ్యవసాయదారులకు ఉత్తమ సేవలందించాలని బంక్ యజమానులను సూచించారు. మండలంలోనిప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేసినందుకు పంపు యాజమాన్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఆర్ పిల్లింగ్ పంపు యజమాన్యం,జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి సర్పంచులు చంద్రకళ, జితేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, రామచంద్ర రెడ్డి, పిఎసిఎస్ సింగల్ విండో డైరెక్టర్ రామ్ రెడ్డి, ఎంపీటీసీ బాలయ్య బంకు యజమాన్యం వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ- మిడ్జిల్

ఏకాగ్రతతో ధ్యానం చేస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రాణి పేట గ్రామ శివారులో శ్రీ అబంజనేయ పిరమిడ్ ధ్యాన మహా శక్తి కేంద్రాన్ని సర్పంచ్ నిరంజన్‌తో కలిసి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడం ద్వారా మనసు సంతోషంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.అన్ని మతాలను ప్రజలందరూ కూడా గౌరవించాలని సూచించారు. అనంతరం రాయల్ కింగ్ వాల్బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించారు. వాలీబాల్ క్రీడాకారులను ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్లు యాదయ్య, మాజీ జెడ్పిటిసి గౌస్ రబ్బాని, పీఎసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు యాదవ్, బాలు, మణికుమార్ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, కృష్ణా నాయక్ రామ్మోహన్ శ్రీకాంత్ నవీనాచారి, భీమ్ రాజు, పట్నం బంగారు, మండల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓ మహాత్మా! నీ హత్య సమర్థనీయమా !

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ఎంత మారిందీ కాలం?
వైపరీత్యాల పరాకాష్ఠ ??
హత్యల సమర్థన ఆటవిక నాగరికత
అది ఆధునికంలో
ప్రవచించే వితండవాదం
విశ్వమానవుల హత్యోదంతాలు
చరిత్ర గర్భంలో
నిక్షిప్తమైన దారుణాలు
సమస్త మానవజాతికే కళంకం
మానవ
ప్రకోపాల విలయతాండవం
క్షణికావేశంలో జరిగిన నరమేధాలెన్నో!
వేదన సాధనలో సాధ్యమయ్యే అత్యద్భుతాలు
జీవన కాల దీక్షలో ఫలించిన
తరతరాల యాతనల నిర్మూలనలు
పరాధీనత శాప విముక్తి - ఆయన తపో ఫలమేగా!
పాక్షిక అవగాహనలో ఆరిపోయిన
ఒక దివ్యజ్యోతి
వెలుగులీను భారతావని ఆయన భిక్షకాదా?
ఏకీకృత భావన ఎందరిలోనో ప్రతిష్ఠించిన
మానవీయ తపస్వి -
మతాల విద్వేష అడ్డుగోడలకు అతీతం కాదా?
సిద్ధాంతరాద్ధాంతాలు ఆపాదనలకు
హత్యలే పరిష్కారమా?
వికసించే మానవ మేధో పరిమళాలు
చీకటిని చీల్చి చెండాడే నిప్పు రవ్వలు
ఓ తపస్వి! ఆకోవలో తపించే మనోబలమీయవా?
(నేడు 30 జనవరి గాంధీ వర్ధంతి నేపథ్యం)

- కే. లక్ష్మణ్ గౌడ్
లుంబిని, మహబూబ్‌నగర్
9704930509

క్రీడలతో శారీరక దృఢత్వం

- రక్తదాన శిబిరం విజయవంతం చేయండి
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దర్గాకు చౌదర్
- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ- జడ్చర్ల

పిల్లలకు యువకులకు క్రీడలతో శారీరక దృఢత్వం పెరగడంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఫిబ్రవరి మూడో తేదీ ఆయన జన్మదిన సందర్భంగా జడ్చర్ల 12వ వార్డు కౌన్సిలర్ రఘురాం గౌడ్ నిర్వహిస్తున్న నియోజక వర్గస్థాయి వాలీబాల్ క్రికెట్ క్రీడలను క్రీడాకారుల జెర్సీలను ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఆయన జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని ప్రతి ఒక్కరు పరస్పర సహకారంతో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానమని ప్రతి ఏడు ఎంతో మందికి ఆపదలో ఉన్నవారికి రక్తదాతలు ఇచ్చిన రక్తం ఉపయోగపడుతుందని అన్నారు.

అనంతరం మైనార్టీ నాయకుల సమక్షంలో అజ్మీర్ దర్గాలో నిర్వహిస్తున్న ఉర్సు సందర్భంగా చిస్తి చౌదర్ లక్ష్మారెడ్డి పంపించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజల సంతోషంగా ఉండాలని ఆయన ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య మున్సిపల్ చైర్ పర్సన్ దొరేపల్లి లక్ష్మి మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి నాయకులు ఇంతియాజ్ శ్రీకాంత్ రామ్మోహన్ శంకర్ నాయక్ దేవా నరసింహ ప్రనిల్ చందర్ ఆయా వర్డ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎస్పీ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మహబూబ్‌నగర్ పట్టణంలో వాహనా దారులు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా నెంబర్ ప్లేట్లకు కనిపించకుండా డ్రైవింగ్ చేస్తున్న వారిని పట్టుకొని పెనాల్టీలు వేయమని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణంలో ఆయన ట్రాఫిక్ రూల్స్ స్వయంగా పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనమందరం బాగుంటాం అని అన్నారు. జిల్లా పోలీసు వెల్ఫేర్ వింగ్స్ (కన్స్యూమర్ స్టోర్, యూనిట్ సురక్ష హాస్పిటల్, గ్యాస్ గోడౌన్, ఫ్యామిలీ క్వార్టర్స్) సందర్శించాలన్నారు. హాస్పిటల్ ని ప్రతిరోజు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వచ్చిన ప్రతి వారికి తగిన వైద్యం చేయాలి అన్నారు, మినరల్ వాటర్ ప్లాంట్ వాటర్ స్టోరేజ్ ట్యాంకులను సరైన సమయానికి శుభ్రపరిచి సప్లై చేయమన్నారు. గ్యాస్ గోదాం నందు ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్ అన్ని సక్రమంగా ఉన్నాయో లేదో రెగ్యులర్ గా చెక్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఫ్యామిలీ క్వార్టర్స్ ని సందర్శించి మీ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి అని ఫ్యామిలీస్ కి చెప్పారు.అలాగే మీరు మంచుగా చదివి గొప్ప ఆఫీసర్లుగా కావలని చిట్ చాట్ చేశారు ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా త్రిబుల్ రైడింగ్ వెళుతూ, చలన వేస్తారా అనే ఉద్దేశంతో వాహన నెంబర్ ప్లేట్ కనిపించకుండా ప్యాడ్ అడ్డం పెట్టుకొని వెళ్లిన వాహనదారుడి నెంబర్ తెలుసుకొని సంబంధిత ట్రాఫిక్ పోలీసు వారు చలానా విధించడం అయినది పట్టణంలోని ఇలా చాలామంది ట్రాఫిక్ రూల్స్ కు విరుద్ధంగా మద్యం సేవించి డ్రైవ్ చేయడం మంచిదికదన్నారు. నెంబర్ ప్లేట్లు సరిగ్గా కనిపించకుండా మరియు నెంబర్ ప్లేట్స్ సగం విరిగి ఉండడం రాష్ డ్రైవింగ్ చేయడం వాహనానికి వచ్చిన సైలెన్సర్ కాకుండా వేరే



సైలెన్సర్ లను బిగించుకుని రోడ్లపై సౌండ్ పొల్యూషన్ చేస్తూ ట్రాఫిక్ నిబంధనలకు ఉల్లంగించిన యెడల వాహనాలను సీజ్ చేసి కోర్టులో హాజరు పరిచి ఫైన్‌లు విధించామన్నారు.

జూరాల చివరి ఆయకట్టు పై వివక్ష!

- నాలుగు దశాబ్దాలుగా జూరాల ఆయకట్టుకు సాగునీటి కష్టాలు.
- సాగునీటి కష్టాలు తీర్చాలి : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



నవతెలంగాణ - చిన్నంబావి

ఉమ్మడి పాలమూరు జిల్లాకు సాగునీటి వరప్రదాయనిగా పేరుగాంచిన జూరాల ప్రాజెక్టు దిగువ ఉన్న సన్నా, చిన్నకారు రైతులకు సాగునీరు అందక చివరయకట్టు రైతులు రోజురోజుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యం అంటూ సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. వనపర్తి జిల్లాలోని చిన్నంబావి మండలంలోని చివరాయకట్టు ఉన్నది. జూరాల ప్రాజెక్టు నిర్మాణం లో ఉన్న పలు సాంకేతిక లోపాల వల్ల నేటికీ రైతులకు గుద్దిబండగా మారింది.ఇది గత నాలుగు దశాబ్దాలుగా ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో రైతులు సర్వస్వం కోల్పోయారు. నిర్వాసితులుగా మారిన ప్రజలను ఉద్దేశించి నిర్మించిన ఏకైక ప్రాజెక్టు జూరాల ప్రాజెక్టు అని ఎవరిని ఉద్దేశించి నిర్మించారో! వారికే న్యాయం జరగకపోతే, ప్రజల తిరుగుబాటు చేపడతారని అందులో భాగంగా ప్రజలు ఆందోళన చేపడుతున్నారని ఆయన అన్నారు. చిన్నంబావి మండల పరిధిలోని శివరాయకట్టు గ్రామాలైన గూడెం, పెద్దదగడ, లక్ష్మి పల్లి, పెద్ద మారు, చిన్నమారు, వెల్టూరు, కొప్పునూరు తదితర గ్రామాలకు సాగునీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు.స్థానికంగా ఏర్పాటు చేసిన చిన్నమారు లిప్ట్ పనిచేయక రైతులు ఒక పంట పండించుకోవడానికి సైతం ప్రభుత్వంతో సీపీఐ(ఎం) నాయకులు అనేక పోరాటాలు చేశారు. అయినా నేటికీ సమస్య పరిష్కారం చూపడంలో ప్రభుత్వం నిర్లక్ష్యమైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నిర్వాసిత గ్రామాలలో రైతులకు కనీసం రభి పంటకైన సాగునీరు అందించాలని జిల్లా ప్రజా ప్రతినిధులు రైతులపై దృష్టి సారించి సాగునీటినీ అందించి పంటలను కాపాడాలని వారు కోరారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో శ్రీశైలం నిర్వాసితుల కోసం కృష్ణా నది పరివాహక ప్రాంతంలో రైతులను ఉద్దేశించిన నిర్మించిన పలు మినీ ఎత్తిపోతల పథకాలను నిర్లక్ష్యం వహించడంతో సాగునీటి ఇబ్బందులు అవుతున్నాయి. కేటాయింపుయేతర ప్రాంతాలను జూరాల ప్రాజెక్టు పరిధి నుంచి తొలగించాలని కోరారు. నియోజకవర్గంలో పలు సాగునీటి ప్రాజెక్టులు నిర్మాణం చోటు చేసుకుంటున్నప్పటికీ, రైతులకు నీళ్ళ అందించడంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సబబు కాదని పలు కాలువల్లో నిర్వాసితులుగా మారిన రైతులకు ఉన్న కొద్దిపాటి భూములకైన సాగునీటినందించి వారి బతుకులు బాగుపరిచే విధంగా ప్రభుత్వం చూడాలి.

సాగునీటి కష్టాలు తీర్చాలి



నియోజకవర్గంలో ఉన్న మినీ లిఫ్ట్ లా పునరుద్ధరణ చేపట్టి రైతులకు సాగునీటి కష్టాలు తీర్చాలి.వచ్చే బడ్జెట్ సమావేశాలలో నిధులు కేటాయించి మినీ ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులు పూర్తి చేయాలి.స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి ఈ విషయంపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి రైతులకు సాగునీరు అందించాలి.

ఎండి జబ్బర్ ,వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి



ఏండ్ల నుంచి... ఎదురుచూపులే..!

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో గత మూడేళ్ల నుంచి పిల్లలకు అందించే బియ్యం అందించడంలేదని చిన్నారుల కుటుంబసభ్యులు పేర్కొంటున్నారు. మండలంలో 21 రేషన్ షాపులో 9448 కార్డులు ఉన్నాయి. నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడే బియ్యం గత కొంతకాలం నుంచి ఉచితంగా అందిస్తుండటంతో ఎంతో మంది ఆత్రుతతో తమ పిల్లలను ఆన్లైన్లో చేర్పించారు. అయితే నమోదు వరకే పరిమితమైనట్లు తెలిపారు. పిల్లలకు బియ్యం అందించడంలేదని ఆఫీసులో సంప్రదిస్తే పై పెండింగ్లో ఉన్నాయని చెబుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి చిన్నారులకు అందించే బియ్యం అందించాలని కోరుతున్నారు. బియ్యం విషయంపై డిప్యూటీ తహసీల్దార్‌ను వివరణ కోరగా ఆత్మకూరు మండలంలో మార్పులు ,చేర్పుల కింద మండలం నుంచి 848 కార్డులు డీఎస్ఓ పెండింగ్లో ఉన్నట్లు పేర్కొన్నారు. డీఎస్ ఓను వివరణ కోరగా .. రాష్ట్ర మొత్తం 2019 నుంచి నిలుపుదల ఉన్నదని తెలిపారు.

అమరచింతలో దోమల బెడద

అమరచింత : పట్టణ కేంద్రంలో దోమల బెడద అధికమైంది. దీంతో ప్రజలు పలు రోగాల బారిన పడి ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో వాడవాడలో విపరీతమైన దోమలు పెరిగిపోవడంతో మలేరియా, టైఫాయిడ్ వంటి జబ్బులబారిన పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ ఆరోపించారు. గత రెండు నెలల క్రితం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో అనేకమంది ప్రజలు, విద్యార్థులు , చిన్నారులు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ రోగాల బారినపడి కొంతమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు లేకపోలేదు. వాడవాడలో దోమల నివారణ కోసం తగు చర్యలు చేపట్టాలని కోరారు.



ముమ్మరంగా రోడ్డు మరమ్మతులు

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని రేచింతల నుంచి శాఖపూర్ వెళ్లే రోడ్డుకు బస్సు సౌకర్యం నిమిత్తం ఆదివారం రోడ్డు మరమ్మతుల పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజా రాఘవేందర్ మాట్లాడుతూ దాదాపు150 ట్రాక్టర్లతో రోడ్డు మరమ్మతులు పనులు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఇదివరకు పెబ్బేరు ఆత్మకూరు బస్సు సౌకర్యం ఉండేదని తెలిపారు. ఈ రోడ్డు సక్రమంగా లేనందున బస్సు నిలిచిపోయిందని పేర్కొన్నారు. బస్సు పునరుద్ధరణ కోసం రోడ్డు మరమ్మతుల పనులు చేపట్టామని పేర్కొన్నారు.

రేపటి నుంచి బీరప్ప ఉత్సవాలు

నవతెలంగాణ -మరికల్

మండలంలోని ఎల్లిగండ్ల, మరికల్ ఎల్లమ్మ , బీరప్ప బండారోత్సవాలను ఈ నెల 31న మంగళవారం రాత్రి 8 గంటలకు మైల శాఖ కార్యక్రమాలు, 1 బుధవారం ఉదయం 10:30 గంటలకు ఎల్లమ్మ పసుపు బండారు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 4న శనివారం సాయంత్రం ఏటి స్థానానికి , 05న ఆదివారం పల్లకీ సేవా కార్యక్రమాలు, సాయంత్రం 5:00 గంటలకు పిల్లలకు పట్టాల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిరు. సోమవారం ఉదయం 10 గంటలకు బండారు ఉత్సవ నిర్వహించనున్నట్లు మాదాసి కురువల పెద్దలు, మరికల్ దండు సాయప్ప,దండు పెద్ద నర్సప్పలు తెలిపారు. అదేవిధంగా ఎలిగేండ్ల గ్రా మంలో బుధవారం ఎల్లమ్మ బండారు ఉత్సవాలు, ఎలిగేండ్ల మాదాసి కురువ పెద్దలు పొర్ల చిన్న బాలప్ప, పొర్ల పెద్ద రాములు, ఎల్లమ్మ , బీరప్ప ఉత్స వాలు,మరికల్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు బండారు కార్యక్రమం జరుగునని, వివిధ మండలాల మాదాసి కురువలు అధిక సంఖ్యలో పాల్గొని, పసుపు బండారు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయండి



నవతెలంగాణ - పెబ్బేరు

హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయాలని వనపర్తి బ్లాక్ హాత్ సే హాత్ జోడో అభియాన్ కోఆర్డినేటర్స్ వనపర్తి పట్టణ కౌన్సిలర్ బ్రహ్మంచారి, రణధీర్‌రెడ్డిలు కోరారు. ఆదివారం పట్టణకేంద్రంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ సన్నాహక సమావేశాన్ని సహారా ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లా డారు. రాహుల్‌గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర ఈ నెల 30న ముగిస్తుందని అన్నారు. ప్రతి కడపకు చేరే విధంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ యా త్రలో మన ప్రియతమ నేత డాక్టర్ చిన్నా రెడ్డి మా జీ మంత్రి వర్యులు ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ పాల్గొంటారని యాత్రకు కావలసిన వనరులు విధివిధానాలపై చర్చించిన ట్లు తెలిపారు. కార్యక్ర మంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్. టౌన్ ప్రెసిడెంట్ కారపాకుల వెంకట్రా ములు, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయ కుల ంరంజిత్‌కుమార్, మండల ఉపాధ్యక్షులు వీరస్వామి నాయుడు, బీసీసెల్ మండల అధ్యక్షుడు వెంక ట రత్నం నాయుడు, హరిబాబు, గౌని యుగందర్ రెడ్డి,టౌన్ మైనారిటీ ప్రెసిడెంట్ జాం గిర్, బిసి సెట్ ప్రెసిడెంట్ రాము, టౌన్ ఉపాధ్యక్షులు గంధం సు నీల్, టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ భాను,మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, నరసింహనాయుడు, మాజీ డైరెక్టర్ రాములు, రజక నరసింహ్మా, నరేందర్,వినయ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ - పానగల్

విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన పాన్గల్ మండలం చింతకుంట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు చింతరాములు సంబంధించిన గేదె విద్యుదాఘాతంతో మృతి చెందిందని ఎంపీటీసీ సభ్యులు రవీందర్‌గౌడ్ పేర్కొన్నారు. గేదె విలువ దాదాపు రూ. 50వేలు ఉంటుందని తెలిపారు. తుమ్మ పొలంలో దగ్గర ఉన్న వాగులు నీళ్లు తాగించడానికి వెళ్లి సమయంలో అక్కడ విద్యాదాఘాతానికి గురై మృతి చెందినట్లు వివరించారు. ప్రభుత్వ పరంగా రైతు చింతల రాము లకు ఆర్థిక సాయం అందించాలని ఎంపీటీసీ కోరారు.



సేవలు అంతంతమాత్రమే..!

- ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల కొరత
- రోగులకు తప్పని తిప్పలు
- పూర్తిస్థాయిలో సేవలందించాలని ప్రజలు, రోగుల వేడుకోలు

నవతెలంగాణ- ఆత్మకూరు

మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు వైద్యసేవలు అంతంత మాత్రమే అందుతున్నాయనడంలో అతిశయోక్తిలేదు. వైద్యుల కొరత తీవ్రంగా ఉండడంతో సరైన సేవలు అందడం లేదని ఆసుపత్రికి వచ్చే రోగులు వాపోతున్నారు. దీనికి తోడు ఆసుపత్రిలో ఇది వరకు ఉన్న డాక్టర్ లక్ష్మణ్, విక్రమ్‌లు బదిలీపై వెళ్లారు. దీంతో ఇక్కడ చాలావరకు వైద్య పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందని పరిస్థితి నెలకొంది. దీంతో రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేందుకు వెనుకడుగులు వేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికి వైద్యశాలలో రోగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రోగులకు పూర్తిస్థాయిలో సేవలందించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆసుపత్రిలో వైద్యసేవల విషయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజకుమార్ సంప్రదించగా ఆసుపత్రిలో ప్రస్తుతం రెగ్యులర్, శాశ్వత ప్రాతిపదిక మీదవైద్యులు లేరని ,కేవలం డిప్యూటేషన్ పైన విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ముగ్గురు విధులు నిర్వహిస్తుండగా వారిలో ఒకరు కంటి వెలుగు కార్యక్రమానికి వెళ్లారని ఇద్దరితో సేవలు అందిస్తున్నామని వివరించారు. అయితే ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల వైద్య విధానపరిషత్‌కు అనుసంధానం చేసిన వైద్యుల నియామకాలు జరుగకపోవడంతో వైద్యుల కొరత ఉన్నట్లు ఆయన చెప్పారు.

పోస్టుమార్టం కోసం వనపర్తికి..

చనిపోయిన వారి మృతదేహాలను పంచనామ నిమిత్తం వనపర్తికి తరలించాల్సి వస్తుంది. కొన్ని సంవత్సరాల నుంచి ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలపై ప్రజలకు ఎంతో నమ్మకంతో పట్టణమే కాకుండా పరిసర గ్రామాలే కాకుండా ప్రక్క మండలాల ప్రజలు, అమరచింత, నర్వ, చిన్న చింతకుంట గ్రామాల ప్రజలు కూడా వైద్య సేవల నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చేవారు. వైద్యుల కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు గురవుతున్నట్లు ప్రజలు, రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వైద్యుల నియామకం చేపట్టి మెరుగైన సేవలు అందించాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



గుర్తింపు కార్డున్న అందరికీ మోటర్ సైకిల్ ఇవ్వాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

నవ తెలంగాణ - వనపర్తి

రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు కలిగిన కార్మికులకు అందరికీ మోటర్ సైకిల్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో అధ్యక్షుడు జి మదన్ సమక్షంలో కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి గత మే నెలలో కార్మికులందరికీ మోటర్ సైకిల్ తెలంగాణ రాష్ట్రంలో ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ మంత్రి ఇంటికి కార్మికులందరూ రాయబారిగా వెళ్లి మంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరనున్నట్లు చెప్పారు. 55 సంవత్సరాలు నిండిన కార్మికునికి వెల్ఫేర్ బోర్డు ద్వారా నెలకు పదివేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న నష్టపరిహారం డబ్బులను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న వెయ్యి నాలుగు కోట్లను వెంటనే వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కే వెంకటయ్య, సహ కారదర్శులు నరేందర్, ఓంకారం, గోవిందు, నందిమల్ల రాములు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



కేతేపల్లిలో పశువైద్య శిబిరం



పాన్‌గల్ : పశువైద్యశాల రాజేంద్రనగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం పశుసంవర్ధక శాఖ వనపర్తి జిల్లా వారి సహకారంతో మండలంలోని కేతేపల్లి గ్రామంలో ఆదివారం ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ పశువైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ డాక్టర్లు కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు హనుమంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పశు వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..



వీపనగండ్ల: మండలంలోని పుల్గర్‌చర్లలో ఆదివారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పీవీ నరసింహారావు వీటర్ని యూనివర్సిటీ రాజేందర్‌నగర్ వారి ఆధ్వర్యంలో సంవర్ధక శాఖ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జాతీయ సేవా పథకం ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి ఒక కోడెలో సర్జరీ చేసి కాలికి ఉన్న రిళ్లను తీయడం జరిగింది. 37 పశువులకు ఉచిత ఆరోగ్య చికిత్సలు , గర్భనిర్ధారణ పరీక్షలు 15, దూడలకు నట్టల నివారణ మందులను వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణ , ఎద్దుల సురేందర్‌రెడ్డి, ప్రొఫెసర్‌లు డాక్టర్ శివనాగ పావని , డాక్టర్ రవికుమాం, డాక్టర్ సాగర్, ట్రైనీ డాక్టర్స్ వనపర్తి జిల్లా పశువైద్యులు డాక్టర్ శ్యామ్, సిబ్బంది, శివాజీ , మధు , కుర్షిత్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

- తెల్లరాళ్లపల్లి తండా సర్పంచ్ శాంతమ్మ



నవ తెలంగాణ - పానగల్

గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలను పట్టించుకొని పరిష్కరిం చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలయ్యాయని సర్పంచ్ శాంతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. తెల్లరాళ్లపల్లి తండా గ్రామపంచాయతీలో, తుమ్మ తండాలో నెలకొన్న సమస్యలపై ఆరాతీసేందుకు గత రెండ్రోజుల నుంచి తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీగా ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతున్న గత సంవత్సరం నుంచి గ్రామ పంచాయతీలకు రా వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రావడంలేదని, దీంతో గ్రామపంచాయతీ అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందని వాపోయారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని, పెండింగ్ నిధులను విడుదల చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన ఫలితంలేకుండా పోయిందని ఆరోపించారు.తెల్లరాళ్లపల్లి తండాలో వివిధ అభి వృద్ధి పనులు పది లక్షలకు పైగా అభివృద్ధి పనులు చేపట్టిన నిధులు లేకపోవడంతో ఫలితంగా గ్రామా ల్లో అభివృద్ధి ఆగిపోయింది. అప్పులు తీర్చలేక పోతున్నాం జిల్లాలో అనేక గ్రామ పంచా యతీలు కూడా ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు కేటాయించిన డబ్బులను వెంటనే విడుదల చేయా లని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గిరిజనుల తం డాల్లో, వివిధ గ్రామాల సర్పంచులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంల ఉప సర్పంచ్ బుజ్జమ్మ ,వార్డ్ సభ్యులు మంగమ్మ , గిరి జన సంఘం జిల్లా అధ్యక్షులు బాల్య నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ బిలియన్ నాయక్ తదితరులు పాల్గొ న్నారు.



అచ్చొచ్చిన అచ్చంపేట ఎవరిదో..?

- గెలుపుపై ఎవరికి వారే ధీమా



నవతెలంగాణ - అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట ఎస్సీ నియోజకవర్గంలో రాజకీయ వేడి మొదలైంది. అచ్చంపేట నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిస్తే... అదే పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది.. ఇది అత్యధిక సార్లు అనవాయితీ వచ్చింది. దీంతో అచ్చంపేటకు అచ్చొచ్చిన అచ్చంపేటగా రాజకీయ నాయకులు, కార్యకర్తలు చెప్పుకుంటారు. ఈ అచ్చొచ్చిన అచ్చంపేట ఈసారి ఎన్నికల్లో ఎవరిని వరికి దక్కెనో అని చర్చ బలంగా జరుగుతుంది. గతంలో అచ్చంపేటలో కేవలం ఇద్దరు వ్యక్తులు మాత్రమే మధ్య మధ్య పోటీ ఉండేది. నేడు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారాయి . అందులో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలో కూడా రాజకీయ పార్టీల పరిస్థితులు మారాయి.. ప్రస్తుతం ప్రధానంగా నాలుగు అభ్యర్థులు మధ్య పోటీ ఉంటుంది. బారత్ రాష్ట్ర సమితి నుంచి గువ్వల బాలరాజు రెండుసార్లు ఎమ్మెల్యేగా అధికార పార్టీ నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.ప్రభుత్వ పథకాలే ప్రధాన ఎజెండాగా ప్రజల్లోకి తీసుకెళ్లి మూడోసారి హైట్రిక్ కొట్టేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి డాక్టరు వంశీకృష్ణ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అచ్చంపేటకు చెందిన వ్యక్తి కావడంతో గెలుపు పైన నమ్మకంతో ఉన్నారు. రేవంత్ రెడ్డి బాధ్యత తీసుకున్న తర్వాత అచ్చంపేటలో బహిరంగ సభ నిర్వహించారు. ఇక్కడి నుంచి పాదయాత్ర చేశారు. కాంగ్రెస్ హయాంలోని అచ్చంపేట అభివృద్ధి జరిగిందని, గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని విమర్శలు చేస్తున్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఏ సంఘటన జరిగినా ..అక్కడికెళ్లి కుటుంబాలను పరామర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, కృషి చేసిన కార్యకర్తలను పార్టీ గుర్తు పెట్టుకుంటుందని, కచ్చితంగా వారికి అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్నారు. బీజేపీ నుంచి శ్రీకాంత్ భీమా, సతీష్ మాదిగ ఇద్దరు వ్యక్తులు టికెట్ ఆశించి కార్యక్రమాలు చేస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ ఓటమి లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలని ప్రతి ఓటరును కలవాలని సూచనలు సలహాలు ఇస్తున్నారు. ఇద్దరిలో టికెట్ ఎవరికి వచ్చిన పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని ప్రచారం చేస్తున్నారు. వివిధ గ్రామాలలో కుల సంఘాల భవనాలకు,దేవాలయాలకు లక్షల్లో విరాళాలు ఇస్తున్నారు.భరత్ ప్రసాద్ బీ కల్వకుర్తి జెడ్పీటీసీ సభ్యులు పోతుగంటి భరత్ ప్రసాద్ కూడా అచ్చంపేట నుంచి పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అధికార పార్టీలో ఉన్నప్పటికీ జిల్లా జెడ్పీ చైర్మన్ పదవి కోసం తీవ్రంగా కృషి చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. అందుకు ప్రధాన కారణం అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అంటూ ప్రచారం చేస్తున్నారు.. అచ్చంపేటలోనాలుగు పర్యాలుగా తన తండ్రి పోతుగంటి రాములు ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాములు వర్గం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అదే బాటలో నేను కూడా అచ్చంపేట ఎమ్మెల్యేగా పోటీలో ఉంటానని కార్యకర్తలకు ,నాయకులకు కలుపుకొని వివిధ కార్యక్రమాలు చేస్తున్నారు. అధిష్టానం టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్ అభ్యర్థిగా కూడా పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. బహుజన సమాజ్ పార్టీ నుంచి కొయ్యల శ్రీను వాసులు, నాగార్జున పోటీ చేయ నున్నట్లు తెలుస్తోంది. వైయస్సార్ తెలంగాణ పార్టీ దండు సిరి రమేష్ టికెట్టు ఆశించి కార్యక్రమాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉండే అవకాశం ఉంది. అదేవిధంగా మరో నలుగురు అభ్యర్థులు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో ఉండే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే మొత్తం మీద ఎన్నికల వేడి అచ్చం పేటలో ప్రారం భమైంది. అచ్చొచ్చిన అచ్చంపేట ఎవరిని వరించునో.. అంటూ ప్రజల్లో చర్చ కొనసాగుతుంది.

బీటీ రోడ్ల శంకుస్థాపన విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ

నవతెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని కుందరం తండా, లాలూ తండా, అల్లంతోట బావి తండా, నెమలి గుట్టతండా, నారాయణ్ పూర్ తండాలలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా సోమవారం చేపట్టనున్న బీటీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎల్లన్న ఎంపీపీ విజయ జైపాల్ నాయక్, శాంతిగోపాల్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ మాట్లాడు తూ.. కల్వకుర్తి నియోజకవర్గంలోని తండాల అభ్యున్నతికి జైపాల్‌యాదవ్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. గిరిజన ప్రజల అభివృద్ధి కోసం, గిరిజన ప్రజల అస్సరాలు తీర్చడం కోసం ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మండలంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో మండల నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జర్నలిస్టులకు అండగా ఉంటాం

- కలెక్టర్ ఉదయ్‌కుమార్



నవతెలంగాణ- కందనూలు

జర్నలిస్టులకు అండగా ఉంటామని, ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను వారికి దక్కే విధంగా కృషి చేస్తానని నాగర్ కర్నూల్ కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ఆయన చాంబర్లో టీయూడబ్ల్యూజే-హెచ్ 143 ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి కలెక్టర్ జర్నలిస్టులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 5న నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమానికి కలెక్టర్ ఉదయ్‌కుమార్ అతిథిగా రావాలని టీయూడబ్ల్యూ జే హెచ్ 143 రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ ఆహ్వానించారు. ఫిబ్రవరి 5న నాగర్ కర్నూల్ లో నిర్వహించే సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహాసభలకు మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీ రాములు, ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, హర్షవర్ధన్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కేఎస్.సురేష్, చంద్రశేఖర్ రావు, రాజేష్ గౌడ్, ఖానాపురం ప్రదీప్, వెంకటస్వామి, అహ్మదుల్లా ఖాన్ లతోపాటు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

కనుల పండువగా స్వామివారి రథోత్సవం

- పట్టువస్త్రాలు సమర్పించిన సర్పంచ్
- అశేష జనవాహిని మధ్య స్వామి వారి కల్యాణోత్సవం



నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని పెద్దపల్లిలోశ్రీ బుగ్గ వెంకటేశ్వర స్వామి శనివారం రాత్రి రథోత్సవం కల్యాణోత్సవాలు ఆశేష జనవాహిని మధ్య అంగరంగ వైభవంగా వేదపండితులు నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి స్థానిక సర్పంచ్ అనసూయసుధాకర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. కోరిన భక్తుల కోరికలు తీర్చే బుగ్గ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు చేసి మొక్కులు చెల్లించారు. దేవాలయ కమిటీ, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనసూయసుధాకర్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా మహిమగల దేవుడుగా బుగ్గ వెంకటేశ్వరస్వామి భక్తులను కాపాడడంతోపాటు వారి అభివృద్ధికి నిరంతరంతోడుగా ఉంటాడని భక్తుల నమ్మకమన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఖోఖో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి వైస్‌చైర్మన్ చటమౌని సుల్తాన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవీ నుంచి తొలగించాలి

నవతెలంగాణ -కందనూలు

కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్సీ పదవీ నుంచి తొలగించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం జాతీయ బీసీసంక్షేమ సంఘం జిల్లాకార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. రాజ్యాంగబద్ధంగా నియమింపబడ్డరాష్ట్ర గవర్నర్‌ను, దొడ్డిదారిన ఎమ్మెల్సీగా ఎన్నికైన పాడికౌశిక్ రెడ్డి తనస్థాయి మరిచి, అసభ్య పదజాలంతో దూషించినందుకు సీఎం కేసీఆర్ అయనపై చర్యలు తీసుకొని ఎమ్మెల్సీ పదవీ నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు గౌరవం లేకపోవడం రాజ్యాంగ వ్యతిరేక పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి, తక్షణమే గవర్నర్‌కు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రగతి భవనం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ కుంభమల్లేష్‌గౌడ్, జిల్లా ఉపా ధ్యక్షుడు సుధాకర్ గౌడ్, జిల్లా యువసేన అధ్యక్షుడు నేష లక్ష్మయ్య, రైతు సంఘం నాయకులు నిరంజన్‌యాదవ్, బీసీ సేన నాయకులు, కొత్రశీను పాల్గొన్నారు.



రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు సురేష్ రెడ్డికి సన్మానం

నవ తెలంగాణ- వెల్దండ



వెల్దండ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సురేష్ రెడ్డిని మండల గిరిజన సంఘం అధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడిగా సురేష్ రెడ్డి సామాజిక సేవలు అందించాలని కోరారు. నూతన రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. క్లబ్ అధ్యక్షుడిగా సామాజిక సేవలు అందించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ గిరిజన భవన్ అధ్యక్షుడు పంతునాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, గిరిజన సంఘం నాయకులు గన్యా నాయక్, జయరాం నాయక్, లాలునాయక్, వెంకట్ నాయక్ పాల్గొన్నారు.

పులితో సెల్ఫీ కావాలా..?

- సఫారీతో లక్కీ ఛాన్స్
- దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఎన్నో ప్రకృతి అందాలు
- ఉమ్మడి రాష్ట్రంలో రాజీవ్ టైగర్ అభయారణ్యం



నవతెలంగా-ణ కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ అభయారణ్యానికి ప్రత్యేక చరిత్ర ఉంది. దాదాపు 2,611 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఎన్నో ప్రకృతి అందాలు వన్యప్రాణులకు నిలయంగా ఉంది. శ్రీశైలం మల్లికార్జున స్వామి, బౌరాపురం, అక్కమహాదేవి గుహలు, ఉమామహేశ్వరం, మద్దిమడుగు లాంటి ఆధ్యాత్మిక ప్రవేశాలతోపాటు శ్రీశైల ప్రాజెక్టు జూరాల వరకునల్లమల అడవికి వడ్డాణంలా ప్రవహించే కృష్ణమ్మ ప్రత్యేక అందంగా నిలుస్తుంది. 1983 నుంచి ఉమ్మడి రాష్ట్రంలో రాజీవ్ టైగర్ అభయారణ్యంగా ఉన్న అడవి తెలంగాణ ఏర్పాటుతో అమ్రాబాద్ అభయారణ్యంగా మారింది. నల్లమల అడవి పెద్దపులులకు ప్రత్యేకంగా నిలుస్తుంది. పెద్ద పులుల రక్షణకు ఆంధ్రప్రదేశ్ తో కలిసి జాయింట్ రివర్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. 2018లో కేంద్ర అటవీశాఖ అంచనా మేరకు 17 పులులు ఉన్నట్లు గుర్తించగా 2022లో ఈ సంఖ్య 26కు చేరాయి. అయితే 30 వరకు పెద్ద పులులు ఉండే అవకాశం ఉన్నట్లు అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ అటవీ శాఖ పెద్దపులులకు సేఫ్ జోన్‌గా మారింది. క్రమేపి పెద్దపులులు సంఖ్య పెరుగుతూ వస్తున్నది. ఈ క్రమంలో ఫారెస్ట్ అధికారి రోహిత్ సఫారీ యాత్రను ఏర్పాటు చేశారు. గత ఏడాది నుంచి విజయవంతంగా సాగుతూ వస్తుంది. దీంతో హైదరాబాద్ నుంచి పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని గతంలో ఉన్న వాహనాలకు తోడుగా కొత్తగా ఎనిమిది సఫారీ వాహనాలను సమకూర్చారు. అదే విధంగా పర్యాటకుల కోసం ఆరు కొత్త కాటేజీలను సైతం ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాల పర్యాటకులు రాత్రివేళ ఈ కాటేజీల్లో బస చేసి ప్రత్యేక అనుభూతిని పొందవచ్చు. ఈ సఫారీ టూర్ కోసం ఆన్లైన్లో టికెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. కాగా అటవీ ప్రాంతంలో వివరాలను ప్రజలందరికీ తెలియజేసేలా ఏటీఆర్ పేరిట ప్రత్యేక వెబ్సైట్ను ఏర్పాటు చేశారు. ఈ అభయారన్యంలో ఉన్న పెద్ద పులులు, చిరుత పులులు, కణతి, మన్నుపోతు, అడవిపందులు, దుప్పిలు, చుక్కల దుప్పిలు, ఎలుగు బంట్లు, కుందేళ్లు, జింకలు, నక్కలు అంబోతులతో పాటు 200 రకాల పక్షులు, క్షీరదాలు వంద రకాలు, సీతాకోకచిలుకలు 50రకాలు ఉన్నాయి. ఇందులో ముఖ్యమైనవి పెద్ద పులులు, చిరుతపులులు, తదితర వన్య ప్రాణులవివరాలు, చెట్లు, పక్షులు వివరాలను వెబ్సైట్లో అందుబాటులో ఉంచనున్నారు. దీంతో అడవి ప్రాముఖ్యత విశేషాలు ప్రజలకు క్షణాల్లోనే తెలుస్తాయి. ఈ వెబ్సైట్‌తో పాటు పుస్తకాలను ముదిరించి వెబ్సైట్‌తో పాటు అందించనున్నారు. సఫారీ వాహనాలు కాటేజీలను మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సఫారీ యాత్రలో రోజుకు 12 మందిని ఆన్లైన్లో బుక్ చేసుకున్న వారికి ఒక్కొక్కరికి రూ.2300 వరకు చెల్లించాలి. ఇందులో రూ.300 ట్రెక్కింగ్, రూ.1000 జంగిల్ సఫారీ చార్జి కాగా ట్రిప్ ముగిసే వరకు 24 గంటలకు బెడ్ రూం చార్జీ మరో వెయ్యితో కలిసి మొత్తం రూ.2300 అవుతుంది. ఇద్దరు అయితే రూ.4600గా చార్జీలు నిర్ణయించారు. నలుగురు వ్యక్తులైతే ఏడు వేలు నిర్ణయించారు. జంగిల్ సఫారీ చార్జీ 24 గంటలకు, డబుల్‌బెడ్ రూం చార్జీలు రూ.నాలుగు చొప్పున చార్జీ నిర్ణయించారు. అరుగురికి అయితే రూ.8500 నిర్ణయించారు. రూ.1500 ఫారెస్ట్ ట్రెక్కింగ్ ఛార్జి రూ.2000 , జంగిల్ సఫారీ చార్జీ, 24 గంటల ట్రిపుల్ బెడ్ రూమ్ కు రూ.6000 చొప్పున మొత్తం రూ.9500గా నిర్ణయించారు. పెరిగిన ధర నేపథ్యంలో ప్రస్తుతం ఈ ధరలు ఉన్నట్లు తెలిపారు.





వన్యప్రాణుల సంరక్షణ, చెట్ల అభివృద్ధి బాగా పెరిగింది



టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లలో నివసించే స్థానిక గిరి జన, చెంచు, ఆదివాసీలను అటవీ సంరక్షణ సిబ్బంది, వాచర్‌లకు ఇతరఉపాధి కల్పించడం ద్వారా అడవిలో కలప చౌర్యం పూర్తిగా ఆగిపోయింది. వన్యప్రాణుల సంఖ్య, వన్యప్రాణుల సంరక్షణ, చెట్ల అభివృద్ధి బాగా పెరిగింది. అడవుల ప్రత్యేకత కాపాడుతూనే, పర్యావరణహిత టూరిజం అందుబాటులోకి రాష్ట్రంలో బాధ్యతా యుతమైన, పర్యావరణహిత టూరిజాన్ని ప్రోత్సహిస్తాం. అటవీ ప్రాంతాలు, టైగర్ రిజర్వుల సమీపంలో మరిన్ని ఎకో టూరిజం ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ. 1.20 కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా తయారు చేశాం. 8 సఫారీ వాహనాలు, రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించిన 6 కాటేజీలను ప్రారంభించాం.

– రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

కొత్తగా శిక్షణను ఇచ్చిన గైడ్లు..



తెలంగాణ రాష్ట్రంలో అద్భుత, ప్రకృతి రమణీయమైన ప్రాంతాలు. పర్యాటకులు ఒక రోజుపాటు అమ్రాబాద్‌లో గడిపేందుకు వీలుగా రూపొందించిన టైగర్ స్టే ప్యాకేజీ ఇకపై ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునేందుకు వీలుగా పోర్టల్‌ను ప్రారంభించాం. అమ్రాబాద్ వచ్చే సందర్శకులకు సేవలు అందించేందుకుకొత్తగా శిక్షణను ఇచ్చిన గైడ్లు.. ఇకపై అందుబాటులో ఉంటారని అటవీ శాఖ ప్రకటించింది.

– జిల్లా అటవీ శాఖ అధికారి, రోహిత్

నేటి నుంచి ఆంజనేయ స్వామి ఉత్సవాలు

- దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పాట్లు పూర్తి
- నూతన ఆలయ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేసిన దేవస్థాన కమిటీ

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండల కేంద్రంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేసినట్లు దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలోనూ దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాల ప్రతిష్టాపనకు స్థానిక ఆలయ కమిటీ నేటి నుంచి రెండురోజులపాటు విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. మండలంలో కొన్నాళ్లుగా ఆంజనేయస్వామి ఆలయం నిర్మాణ పనులు చేపట్టిన ఆలయ కమిటీ ప్రస్తుతం ఆలయ నిర్మాణం పూర్తి చేశారు. ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో గర్భగుడిలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన చేయనున్నారు. అలాగే స్వామివారి ఆలయంలో మొట్టమొదటగా పూజలు అందుకునే గణపతి విగ్రహ ప్రతిష్టాపన స్వామివారి ఆలయం ఎదుట ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. తిమ్మాజీపేటతోపాటు ఇతర ప్రాంతాలకు చెందిన వేద పండితుల ఆధ్వర్యంలో స్వామివారి నూతన ఆలయ ప్రారంభోత్సవ ఉత్సవ మూర్తుల విగ్రహ ప్రతిష్టాపన అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. మూడు రోజులపాటు ప్రతిష్టాపన ఆంజనేయస్వామి నూతన ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతిష్టాపన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు దాచేపల్లి వేణు తెలిపారు. మొదటిరోజూ 30న ఉదయం ఎనిమిది గంటలకు గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవాచనం, అఖండదీప ప్రజ్వలన, రక్షాబంధనం, రుత్వికగరణం, సర్వదేవతమంటపారాదనం, అగ్నిప్రతిష్ట, గణపతి మంటప హెూమాలు సాయంత్రం 6 గంటలకు జలిదివానం హారతి మంత్రపుష్పం ఉంటాయి. 31న ఉదయం 8 గంటలకు పాత్రంకాల మంటప పూజలు, ప్రతిష్ట విగ్రహ మూలతంత్ర హెూమాలు, సాయంత్రం 6గంటలకు దాన్యాదివాసం, శయ్యదివాసం, పుష్పాదివాసం, హారతి మంత్రపుష్పం, నిర్వహిస్తారు. ఫిబ్రవరి 1న ఉదయం ఎనిమిది గంటలకు పాతకాల పూజలు, యంత్ర ప్రతిష్ట, విగ్రహప్రతిష్ట, హెూమాలు, అష్టదిగ్బలి, పూర్ణాహుతి, ఆంజనేయస్వామి అభిషేకం, హారతి కార్యక్రమాలతో ఉత్సవాలు ముగిస్తాయి. ఉత్సవాలలో పాల్గొనేందుకు ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

హాజరుకానున్న ఎమ్మెల్యేలు

స్వామివారి దైవ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలానికి చెందిన ఇద్దరు





ఎమ్మెల్యేలు మాజీమంత్రి జడ్చర్ల ఎమ్మెల్యే అవంచ లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎంపీ రాములు, జెడ్పీచైర్‌పర్సన్ శాంత కుమారి, డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డితోపాటు మండల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరుకానున్నారు.

ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక దాడులు

- 10 లీటర్ల నాటు సారా స్వాధీనం



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ గ్రామంలో ఆదివారం నాగర్‌కర్నూల్ డీటీఎఫ్ కొల్లాపూర్ ఎక్సైజ్ సిబ్బంది ఆకస్మిక దాడులు చేసి అక్రమంగా తయారుచేసిన 10 లీటర్ల నాటుసారాను ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు సీఐ ఏడుకొండలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నాటుసారాకు అవసరమయ్యే సామాగ్రిని అమ్మిన, అక్రమంగా నాటు సారాను తయారుచేసి, విక్రయించిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ దాడులలో నాగర్ కర్నూల్ డీటీఎఫ్ ఎక్సైజ్ సిబ్బంది, కొల్లాపూర్ ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని మినీ బస్టాండ్



నవతెలంగాణ -తాడూర్

ప్రారంభానికి నోచుకొని తాడూరు మినీ బస్టాండ్ మండల కేంద్రంలోని మినీ బస్టాండ్ ను నిర్మించి దాదాపు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ప్రారంభం కాలేదని ప్రయాణికులు వాపోతున్నారు. శనివారం జరిగే సంతలో టాయిలెట్లు, బాత్రూమ్స్ లేక మహిళా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ పక్కన సులభ కాంప్లెక్స్ ఉన్నప్పటికీ ప్రారంభం కాలే దు. అధికారుల స్పందించి బస్టాండ్‌ను సులభ కాంప్లెక్స్‌ను ప్రారంభించి సమస్యలను తీర్చాలని మహిళా రైతులు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఉపాధ్యాయులు ఆంగ్లభాషపై ఆసక్తిని పెంచాలి

నవతెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలోని లహరిగార్డెన్‌లో ఆదివారం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు ఆంగ్లబోధనలో స్కిల్స్ మరియు డ్రాఫ్టింగ్ స్కిల్స్ పై ఎస్సీఈఆర్టీ, విల్‌టూకెన్ ఇంగ్లిష్ ఇన్‌స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ఏ రామేశ్వర్ గౌడ్ నిర్వహించారు. జిల్లాలో పనిచేస్తున్నా 500మంది ఉపాధ్యాయులు కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు ఆంగ్లంపై ఆసక్తిని, స్పీకింగ్ స్కిల్స్ పెంపొందించాలంటే ఉపాధ్యాయు లు మాత్రమే సాధించగలరని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్నట్టు రామేశ్వర్‌గౌడ్ తెలియజేశారు. ఈ తరగతులు వర్చువల్‌గా ఇంకా 45రోజులపాటు కొనసాగుతాయని తెలిపారు. ఉపాధ్యాయులందరూ బాషా నైపుణ్య అభివృద్ధి చేసుకొని పాఠశాలలో చిన్నారులకి స్పీకింగ్ స్కిల్స్ పెంపొందించేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





కెనాల్ నీటిలో నుంచి టర్బైన్ ద్వారా విద్యుత్ తయారు

నవతెలంగాణ - కందనూలు



కెనాల్ వాటర్ నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ఎలా అంటే ప్రవహిస్తున్న కెనాల్ నీటిలో నుంచి టర్బైన్ ద్వారా విద్యుత్‌ను తయారు చేయవచ్చు. అలాగే అందులోని వాటర్ వృథా కాకుండా వంటపొలాలకు సాగునీరుగా ఉపయోగించుకోవచ్చు. భవిష్యత్‌లో మనం ఉపయోగించే విద్యుత్ ఎంతోముఖ్యం. ఈ పద్ధతి ద్వారా మనం టర్బైన్ నుంచి విద్యుత్ తయారు చేసుకోవడంతో ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుంది. (కెనాల్ సమీపంలోని వారు) ఇలాంటి పద్ధతులను ఉపయోగించి తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు.

రైతు పరిరక్షణ పోస్టర్ విడుదల



నవ తెలంగాణ- మరికల్

మండలంలోని చిత్తనూరు శివారులో రైతులతో కలిసి రైతుపరిరక్షణ దీక్ష పోస్టర్లను ఆదివారం చిత్తలూరులో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ గుప్త, పార్టీ జనరల్ సెక్రెటరీ సుదర్శన్, జిల్లా ఇన్చార్జ్ ఆశిరెడ్డి పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిత్తనూరు ఇథనాల్ కంపెనీతో ఎన్నో సమస్యలు రైతులు ఎదుర్కొంటు న్నారన్నారని, కంపెనీతో జలకాలుష్యం, వాయుకాలుష్యం, పర్యావరణ సమస్యలతో పంటలు దెబ్బతింటున్నాయన్నారు. ఫిబ్రవరి 2న మహబూబ్నగర్‌లోని జరిగే పోరాటానికి రైతుల పక్షాన సంపూర్ణ మద్దతు తెలంగాణ ప్రజా పార్టీ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు.

పారా ఒలంపిక్ త్రో బాల్‌కు దామరగిద్ద నివాసి ఎంపిక



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

దామరగిద్ద నివాసి అయిన చింతచెట్టు కనకప్ప పారా ఒలంపిక్ త్రోబాల్లో అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా ఆదివారం లైయన్స్ ఆఫ్ నారాయణపేట, వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లా కేంద్రంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో దామరగిద్ద నివాసి ఎంపిక కావడం సంతోషకరమని అన్నారు. ఫిబ్రవరి 19నుండి 26 వరకు బంగ్లాదేశ్లో జరిగే అంతర్జాతీయ స్థాయిలో ఆడనున్నట్లు తెలిపారు. బీద కుటుంబం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట గవర్నర్ లయన్ హరి నారాయణ భట్టడ్ మాట్లాడుతూ.. బీదా పరిస్థితి ఉన్నప్పటికీ పట్టువదలని విక్రమార్కుడిలా అంచలంచెలుగా అంతర్జాతీయస్థాయికి ఎదగడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైనప్పటికీ అంతర్జాతీయస్థాయిలో రాణించాలన్నారు. గ్రామానికి జిల్లాకు రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలన్నారు. అనంతరం రూ. 25 వేలు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి సాయినాథ్, కో-శాధికారి రవికుమార్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ జిల్లా అధ్యక్షుడు కథలప్ప, దామరగిద్ద మాజీ సర్పంచ్ రవీందర్, బాపన్‌పల్లి ఎంపీటీసీ చంద్రశేఖర్, పీడీ నర్సింహులు, పీఈటీ వెంకటప్ప, సదానందం, అమరేష్ పాల్గొన్నారు. దాతలు ఎవరైనా సాహాయం చేయాలనుకున్న వారు 6303567319 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ విడుదల



నవతెలంగాణ - అయిజ

మండలంలోని ఆదివారం శ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర పోస్టర్లను దేవస్థాన కమిటీ సభ్యులు, పట్టణ పెద్దలు, ప్రజా ప్రతినిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 8 నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 21 వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని దేవస్థాన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పోస్టర్ విడుదల అనంతరం జాతర సందర్భంగా నిర్వహించనున్న పశువుల బలప్రదర్శన పోటీలకు బింగిదొడ్డి మాజీ సర్పంచ్ దొడ్డప్ప రూ. 20,016లు ఆలయకమిటీ సభ్యులకు అందజేశారు. ప్రతి సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయని ఈసారి కూడా విజయవంతం చేయాలని ప్రతిఒక్కరూ సహ కరించాలని వారు పేర్కొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం



నవతెలంగాణ - అయిజ

మండలంలోని ఉత్తనూరులో ఆదివారం శ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉత్తనూరు తిరుమలరెడ్డి కుమారుడు గౌతమ్‌రెడ్డి ఆహ్వానం మేరకు బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు ప్రారంభించేందుకు ముఖ్యఅతిథులుగా మాజీమంత్రి జూపల్లికృష్ణారావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు మెమెంటో అందజేస్తూ శాలువాతో పూల మాలతో సత్కరించారు. అనంతరం బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ కొనసాగుతుండడంతో క్రీడాకా రులను అభినందించారు. ఈ నేపథ్యంలో ఉత్తనూర్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న బాస్కెట్బాల్ టోర్నమెంట్‌ను మరియు అదేవిధంగా సబ్‌జూనియర్ పశుబల ప్రదర్శనలో తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రరాష్ట్రాల నుంచి తరలివచ్చిన వృషభరాజములు పశుల ప్రదర్శనలో పాల్గొనడంతో పోటీలను తిలకించేందుకు ఉత్సాహంగా రైతులు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రోబో సహాయంతో బోర్‌వెల్ నుంచి పిల్లలను రక్షించడం

నవతెలంగాణ - కందనూలు



బోరు బావి పూడ్చకుండా ఉండడం కారణంగా బోర్వెల్ ప్రమాదాలు జరగడం చిక్కుకున్న బోరు బావి నుంచి పిల్లలను రక్షించడం ఒక పోర్టబుల్ రోబోట్ సహాయంతో పిల్లలను రక్షించవచ్చు. దీని ఖర్చు తక్కువ చర్య వేగంగా ఖచ్చితమైనది. ఈ రోబోట్ ఆక్సిజన్ సరఫరా చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది సీసీటీవీ కెమెరాను ఉపయోగించి నిరంతరం పరిశీలించ వచ్చు. తక్కువ సమయంలో రోబోటిక్ పరికరాలు, సేఫ్టీ ఎయిర్ బ్యాగ్ సహాయంతో బోర్వెల్ లోపల పడిపోయిన పిల్లలను రక్షించడమే ఈ ప్రాజెక్టు యొక్క ప్రధాన లక్ష్యం. కెమెరా, రోబోట్ యొక్క కంట్రోల్ యూనిట్ సాయం తో పిల్లలను మాన్యువల్‌గా మానిటర్ చేసి పిల్లలను రక్షించుకోవచ్చు. రోబోట్ యొక్క వివిధ చర్యలను సాధించడానికి , నియంత్రించడానికి అనేక భాగాలు సీసీటీవీ కెమెరా, ఆక్సిజన్ సప్లై యూనిట్, సర్వో మోటార్ , మోటార్ డ్రైవర్, సర్క్యూట్, డీసీ మోటర్, సేఫ్టీ ఎయిర్ బ్యాగ్, రోబోటిక్ ఆర్మ్ వంటి హార్డ్వేర్ కాంపోనెంట్లను ఉపయోగించి బోరు బావిలో పడ్డ పిల్లలను రక్షించుకోవచ్చు.

డ్రైనేజీ పనులు వేగవంతంగా చేయాలి

- ఎమ్మెల్యే అబ్రహం

నవతెలంగాణ- అలంపూర్

అలంపూర్ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహిస్తున్న డ్రైనేజి పనుల వేగవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే అబ్రహం సూచించారు. ఆదివారం డ్రైనేజీ పనులను పరిశీలించారు. డ్రైనేజీతో పాటు సెంటర్ లైటింగ్, రోడ్డు డివైడర్ పనులు కూడా త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అభివృద్ధికి నోచుకోని 'మద్దూరు'

- ఇండ్ల స్థలాలున్న ప్రభుత్వ ప్రయోజనం సున్నా
- స్థలాలు ఇప్పిస్తామని అక్రమంగా వసూలు





నవతెలంగాణ -ఉండవల్లి

భారీ వర్షాల ప్రభావంతో తుంగభద్రనది వరద ముంపునకు గురై 13 సంవత్సరాలు గడిచిన నేటికీ మోక్షం లేదని స్థానికులు ఆవేద వ్యక్తపరుస్తున్నారు. మానవపాడు మండలంలోని మద్దూరు, తుంగభద్రనదికి కూత వేటు దూరంలో ఉన్నది. గ్రామంలోనూ సుమారు 620 కుటుంబాలు నివసిస్తున్నాయి. 2009లో భారీ వర్షాల ప్రభావంతో గ్రామం మొత్తం ముంపునకుగురై సర్వస్వం కోల్పోయినది. అప్పటినుంచి ఇప్పటివరకు మద్దూరు ప్రజల దుస్థితి దారుణంగా ఉన్నది. ఇండ్లు లేక రేకుల షెడ్డు వేసుకొని కాలం గడుపుతున్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వరదబాధితులకోసం ఇండ్ల స్థలాలకోసం 21ఎకరాలు కొనుగోలు చేసింది. నేటికీ ఇండ్లస్థలాలు నోచుకోకపోవడంతో స్థలాలు లేక ఇరుకు గదుల మధ్యన కాలం జీవిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం చొరవ తీసుకోకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే అబ్రహం ఉన్నతాధికారులు, ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేయకపోవడంతో నేటికి సమస్యగానే మిగిలింది. అంతేకాక ఇండ్లస్థలాలు ఇప్పిస్తామని అక్రమంగా వసూలు చేసుకుంటూ లబ్ధిదారుల వద్ద రూ. 5వేలు వసూలు చేసినట్లు సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అపరిశుభ్రంగా దుర్వాసనతో ఇబ్బందులు

గ్రామంలోనూ మురికి నీరునిల్వ చేరడంతో ఈగలు దోమలు వ్యాప్తి చెంది దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మద్దూరుకు విద్యార్థులు చదువుకోవడానికి రవాణా సౌకర్యానికి నోచుకోని పరిస్థితి ఉన్నది. ఆ గ్రామ ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్న రవాణా సౌకర్యంలేక విద్యార్థులు కాలినడకన మీదనే ఆధారపడి ప్రయాణించే పరిస్థితులున్నాయి. బాలికలు ఉన్నత చదువు చదివించుకోలేక మధ్యనే చదువులు మానేసి పరిస్థితులు ఉంది.

మొక్కలను కాపాడడంలోనూ అధికారులు విఫలం ?

మద్దూరులో హరితహారం కింద మొక్కలు నాటడం, డంపింగ్ యార్డు, హరితహారం మొక్కలు, శ్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక వంటి అభివృద్ధి పనులు చేపట్టింది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే మొక్కలను కాపాడడంలోనూ అధికారులు పూర్తిగా విఫలమైయ్యారు.

పర్యవేక్షణ కరువు

పర్యవేక్షణ గ్రామాన్ని ఉన్నతస్థాయి అధికారుల సందర్శించడం లేదు. నేటి సమస్యలతోనే గ్రామ ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మద్దూరు గ్రామ ప్రజల సమస్యలు తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం..



గ్రామంలో డ్రైనేజీ లేక రాత్రి వేళలో ఈగలు దోమలతోనూ దుర్వాసనతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని చెప్పి రూ. 5 వేలు వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నాతాధికారులు స్పందించి స్థలాలిచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతన్నాం.

- స్థానికుడు, మల్లయ్య

తండాల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

- పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

నవతెలంగాణ- మల్దకల్

మండల పరిధిలోని మద్దెలబండ పెద్దతాండలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ సరిత హాజరై పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేకి గ్రామ సర్పంచ్‌శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో గత ప్రభుత్వాలలో తాండాలను పట్టించుకున్న పాపానా పోలేదని నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో తాండాలకు గ్రామపంచాయతీ ఏర్పాటుచేసి తండాలోని ఎస్టీలకు గ్రామ సర్పంచ్‌గా అవకాశం కల్పించి వారికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని సౌకర్యాలను గ్రామంలో మౌలిక వసతులు కల్పించి అన్ని గ్రామ పంచాయతీలతో సమానంగా తండాలోని పంచాయతీలో అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని బూడిదిపాడు, అమర వాయి, మద్దెలబండతాండ, మల్దకల్, నాగర్‌దొడ్డి, కుర్తి రావులచెర్వు, గ్రామాల్లో బీసీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణపనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యేకు సర్పంచ్లు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమకోసం పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజల లబ్దిపొందే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబురామన్ గౌడ్, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపి వీరన్న, వైస్ ఎంపీపీ వీరన్న, మార్కెట్ డైరెక్టర్ సవరన్న, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటన్న, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెం కటేశ్వరరెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీతారాంరెడ్డి, విక్రసింహారెడ్డి, నరసింహారెడ్డి, తుము కృష్ణారెడ్డి, మహబూబ్ అలీ, ఆంజనేయులు, మాజీ జెడ్పీ టీసీ భాస్కర్, ఎల్లప్ప, మండల యూత్ లీడర్ ప్రవీణ్, సర్పంచులు పురుషోత్తం రెడ్డి, ప్రతాప్, యాకోబ్, పద్మమ్మ, జయమ్మ, తాన్యనాయక్, ఎంపీటీసీలు గోపా లొరెడ్డి, పెద్దొడ్డిరాజు, సరోజమ్మ మహేష్, పెద్దపల్లి అజయ్, కర్ణాకర్ పాల్గొన్నారు.



రోడ్డు ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు

- ప్రహరీ తొలగించి.. గుంతలు పూడ్చిన గ్రామస్తులు

నవతెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామ ప్రధాన రహదారిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించారని ఆరోపిస్తూ గ్రామస్తులు ఆదివారం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏర్పాటు చేసిన ప్రహరీ పలకలను తొలగించారు. దొంగరోడు నుండి గ్రామానికి వెళ్లే రహదారిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించి ప్రహరీ నిర్మిస్తున్నారని సమాచారం తెలుసుకునే గ్రామస్తులు పనులను అడ్డుకున్నారు. రహదారి వెంబడి తెలంగాణ హరితహారం లో నాటిన మొక్కలను సైతం ఆక్రమించుకొని వెంచర్ ప్రహరీ నిర్మిస్తున్నారని నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. గ్రామానికి వెళ్లే రహదారి నిబంధన మేరకు ఉండాలని వెంచర్నిర్వాహకులు ఏర్పాటు చేసిన పలకలను తొలగించారు. అనంతరం వారు తీసిన పునాది గుంతలను జెసిబి సాయయం తో పూడ్చారు. రహదారి ఆక్రమణకు గురైతే గ్రామస్తులందరం ఐక్య పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి , నాయకులు రాజు , శేఖర్ రెడ్డి తదితరులున్నారు.



జీవో నెంబర్ 69 అమలు పరచాలి

- ఏఐపీకేఎస్ డిమాండ్

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం జీవో నెంబర్ 69 ద్వారా పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా పేట జిల్లాకు సాగునీరు లభిస్తుందని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ ప్రజా పంథ పార్టీ కార్యాలయంలో ఆదివారం అఖిల భారత ప్రగతి శిలా రైతు సంఘం (ఏఐపీకేఎస్) సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గతంలో జరిగిన ఉద్యమాల నిర్మాణాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్తవ్యాలను రూపకల్పన చేశారు. ఈ సర్వసభ్య సమావేశంలో పేట కొడంగల్ ఎత్తిపోతలు జీవో 69 ద్వారా బేటా జిల్లాలో వ్యవసాయ భూములకు సాగునీరు అందివ్వాలని, రైతుల పండించిన అన్ని రకాల పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా మద్దతు ధరలు నిర్ణయించాలని, రైతులు పండించిన పత్తి పంటను ప్రభుత్వమే క్వింటాలుకు రూ. 12 వేలు చొప్పున కొనుగోలు చేయాలని, రైతు భూమి ధరణి పోర్టల్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, రైతాగానికి వ్యవసాయ పరికరాలకు, ఎరువులకు సబ్సిడీలు ఇవ్వాలని, సమావేశంలో ఏక గ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం పేట జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భగవంతు, ప్రధాన కార్యదర్శిగా బి. యాదగిరి, ఉపాధ్యక్షుడిగా చెన్నారెడ్డి, కొండనర్సింహులు, బాల కృష్ణ, సహాయ కార్యదర్శులుగా నారాయణ, కృష్ణయ్య, రాములుతో పదిమంది సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కమిటీ జిల్లా రైతాంగ సమస్యలపై నిరంతరం సమస్యల పరిష్కారదిశగా ఉద్యమంలో పని చేస్తామని అన్నారు.



ఏప్రిల్ 5న చలో ఢిల్లీ : సీఐటీయూ



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం సీఐటీయూ జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.వెంకటరామరెడ్డి, బాల్‌రామ్‌లు ముఖ్యఅతిథులు హాజరై మాట్లాడుతూ.. కార్మిక వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.. స్వాతంత్రానికి పూర్వం నుంచి పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలను కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ గురించి నాలుగు కార్మిక కోడ్లుగా తీసుకొచ్చారని ఇవి కార్మికులను యజమానులకు కట్టు బానిసలుగా ఉండే దుస్థితి తీసుకొస్తాయని ఆందోళన వ్యక్తంచేశారు. నరేంద్ర మోదీ తెచ్చిన నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు బ్యాంకింగ్, రైల్వే, విమన యానం తదితర దేశ సంపదలను బడాబాబులకు అమ్ముద్దని దేశసంపద కాపాడాలని అందుకే కార్మికవర్గం అత్యధిక సంఖ్యలో ఏప్రిల్ 5న పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాకు కన్వీనర్ పుంజనూరు ఆంజనేయులు, జిల్లా నాయకులు జోషి, గోవిందరాజులు, వీవోఏ జిల్లా అధ్యక్షుడు భీమేష్, జిల్లా కార్యదర్శి దర్పల్లి శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి వీరనాగూరు శంకర్, నాయకులు దాసరి వెంకటరాములు, క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నాయకులు కాశీనాథ్, భీమ్సేన్, కృష్ణయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చంద్రప్ప, మిషన్‌భగీరథ జిల్లా నాయకులు చౌడప్ప, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటయ్య, రవి, సుమిత్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- ధరూర్

కేంద్రంలో జెడ్పీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీమతి సరితతిరుపతయ్య నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కే గోవింద్, మహిళా ఉపాధ్యక్షురాలు రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ- మల్దకల్

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో మల్టీపర్పస్‌వర్కర్స్‌గా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ వర్కర్ల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని, సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనాలను జీవో 11లేదా 14 ప్రకారం ఇవ్వాలని, వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలని, సాధారణ మరణానికి రూ. 5లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 30శాతం ఫిట్మెంట్, ఈఎస్ఐ, పీఎఫ్ వెంటనే అమలు చేయాలన్నారు. ప్రతి నెల శానిటేషన్ వస్తువుల ఇవ్వాలని, ప్రతినెల 5వతేదీలోపు జీతాలు ఇవ్వాలని, 8గంటలు పనినే చేయాలని, ప్రతి ఆదివారం సెలవు ఇవ్వాలన్నారు. పంచాయతీల సెక్రెటరీ, సర్పంచుల వేధింపులు ఆపాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీను, రామచంద్ర, సులేమాన్, తిమ్మప్పలి ఎల్లప్ప, అంజి, పరశురాముడు, భీమన్న, జయరాములు, శంకర్, ఆంజనేయులుచ, ఏదన్న, దేవరాజు, చంద్రన్న, ప్రభుదాసు, కిష్టన్న, సత్యన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

27, 28వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ -ధరూర్

జిల్లా కేంద్రంలోని 27, 28వ వార్డులో ఆదివారం వార్డ్‌వాక్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలను మున్సిపల్ చైర్మన్ బీఎస్‌కేశవ్‌తోపాటు కౌన్సిలర్ మురళి పర్యటించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వడ్డెర సంఘం కుల పెద్దలతోకలిసి శ్రీ రామాంజనేయ దేవస్థానం ఆలయం గురించి ఆయన కౌన్సిలర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలోనే ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి సహాయసహకారాలతో రామాంజనేయ దేవస్థానం ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించి వెంటనే వీలైనంత త్వరగా నిర్మాణపనులు పూర్తిచేయి స్తామన్నారు. అదేవిధంగా వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ, తాగునీటి, తదితర సమస్యలు ఎమైనా ఉంటే తన దృష్టికి తెలవాలని, వెంటనే పరిష్కరిస్తామ న్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వడ్డెరసంఘం, కులపెద్దలు, యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనానికి వేలం

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహవానికి ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖవారు ఈనెల 31 ఉదయం 10:30 గంటలకు వేలం వేస్తున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వై. నాగేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదల్చినవారు వెయ్యి రూపాయాలు ధరవత్తుతోపాల్గొనాలని సూచించారు. ఈ వేలంలో డిస్టిక్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి మహబూబ్‌నగర్ ఎస్. సైదులు ఆధ్వర్యంలో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు వేలంలో పాల్గొనవచ్చునని తెలిపారు.